# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.19.11.2024.

## <u>రోడ్డు ప్రమాదం కేసులో లారీ డ్రైవర్ కు ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.</u>

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధి లోని పటమట పోలీస్ స్టేషన్ లో నమోదైన Cr.no.372/2017 U/S 304 A, 337 IPC కేసులో నిందితుడైన లారీ డ్రైవర్ గుంటూరు జిల్లా పత్తిపాడు ఏరియాకు చెందిన వాడపల్లి బాల జోజాప్ప (42 సం.) పై నేరం ఋజువైనందున ది.19.11.2024 వ తేదీన మూడవ అడిషనల్ చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ పి.తిరుమల రావు గారు నిందితునికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు 1500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాది అయిన విజయవాడ రామకృష్ణ పురానికి చెందిన సింగంపల్లి అప్పారావు వయస్సు 45 సం. ఫౌండ్రీ లో పనిచేసుకొని జీవిస్తున్నట్లు ఈ క్రమంలో 07.06. 2017 వ తేదీన ఉదయం 6 గంటలకు డ్యూటీ వెళ్ళవలసి ఉండగా తన హొండా యాక్టివా వాహనంపై డ్యూటీకి వెళుచుండగా ఎన్ హెచ్ 16 పై ఎనికెపాడు వెళ్లేసరికి మార్గమద్యంలో ప్రసాదంపాడు వద్ద తనతో పాటు డ్యూటీ ఎక్కవలసిన స్టోర్ కీపర్ అయినా తిరుమల రావు కుడా వస్తాననగా అతనిని తన బండి మీద వెనుక వైపు ఎక్కించుకొని ఎనికేపాడు 24 కె డివైడర్ కటింగ్ క్రాస్ చేసి అతను పని చేసే ఫౌండ్రీ గేటు వద్దకు వచ్చేసరికి సుమారు ఉదయం 5.45గంటల సమయం లో గన్నవరం వైపు నుండి విజయవాడ వైపు వచ్చేAP16TT2868 అను లారీ డ్రైవర్ తన లారిని అతి వేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా హారన్ కొట్టకుండా వచ్చి గుద్దగా ఇద్దరు క్రింద పడిపోయినారు. అంతట ఫిర్యాది వెనక కూర్చున్నటువంటి తిరుమలరావును కొంత దూరం లారీతో పాటు ఈడ్చుకొని వెళ్లగా తిరుమలరావు అక్కడికక్కడే చనిపోయినాడు. అనంతరం చుట్టుపక్కల ఉన్నవారు గాయలపాలయిన సింగంపల్లి అప్పారావును అంబులెన్స్ ద్వారా జి.జి.హెచ్ కు తీసుకువెళ్లి చికిత్స చేస్తున్నట్లు ఇచ్చిన ఫిర్యాదు పై పటమట పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణ అనతరం ది.08.06.2017 తేదిన పటమట పోలీస్ వారు లారీ డ్రైవర్ వాడపల్లి బాల జోజాప్ప ను అరెస్ట్ చేసి న్యాయస్థానం నందు హాజరుపరచడం జరిగింది. విచారణ అనంతరం లారీ డ్రైవర్ గుంటూరు జిల్లా పత్తిపాడు ఏరియాకు చెందిన వాడపల్లి బాల జోజాప్ప (42 సం.) పై నేరం ఋజువైనందున ది.19.11.2024 వ తేదీన మూడవ అడిషనల్ చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ పి.తిరుమల రావు గారు నిందితునికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష మరియు 1500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బి.గంగాధర్ గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీజగదీశ్వరరావు గారు, పటమట ఎస్.ఐ. శ్రీ రెహమాన్ జానీ గార్ల పర్యవేక్షణలో 09 మంది సాక్షులను కోర్టులో విచారించడం జరిగింది.

* * *